## 'స్వర్ణ' విజేత చరణ్‌తేజ్‌కు అభినందన



స్వర్ణ పతకం, సర్టిఫికెట్‌తో చరణ్ తేజ్

బూర్గంపహాడ్, నవంబర్ 18: పాఠశాల విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీ సీసీఆర్‌టీ ప్రాంగణంలో ఈ నెల 15, 16 తేదీల్లో 'కళా ఉత్సవ్' పోటీలు జరిగాయి. వోకల్ మ్యూజిక్ క్లాసికల్ విభాగంలో సారపాక లోని భద్రాచలం పబ్లిక్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి తోకల చరణ్‌తేజ్ ప్రథముడిగా నిలిచి, స్వర్ణ పతకం సాధించాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇతడిని, శిక్షణ ఇచ్చిన సంగీతం ఉపాధ్యాయురాలు శ్యామలను డీఈవో ఎం.వెంకటేశ్వరాచారి, వైస్ ప్రిన్సిపాల్ రాజేష్ శ్రీవాత్సవ, ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థులకు అస్వస్థత

మణుగూరు టౌన్, నవంబర్ 18: మండలంలోని సమితిసింగారం పంచాయతీ అరుంధతీనగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం చేసిన 11 మంది విద్యార్థులు అస్వస్థులయ్యారు. వారిని ఉపాధ్యాయులు వెంటనే మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సరిగ్గా వండని అన్నం, కూరలు తిన్నందునే అస్వస్థులైనట్లు వైద్యులు చెప్పారు. వారి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు.

## ఆలయంలో పూజలు

పాల్వంచ, నవంబర్ 18 : మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు గ్రామంలో ఉన్న జగదాంబ ఆలయంలో శనివారం జగదాంబ, మేడారం, భద్రకాళి పూజారుల సంఘం రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. సంఘం జాతీయ అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ అర్హులైన పూజారులందరికీ గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ప్రసాద్, కిశోర్, శంకర్ సాదువు, దేశ్యా, సురేశ్ స్వామి పాల్గొన్నారు.

## తల కొరివి పెట్టిన తనయ

గుండాల, నవంబర్ 18: గుండాల గ్రామస్తుడు బత్తిని శ్రీను(45) తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతిచెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె మౌనిక తలకొరివి పెట్టింది.

## శవపేటిక అందజేత

పినపాక, నవంబర్ 18: పినపాక పంచాయతీకి దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శనివారం శవపేటిక(ఫ్రీజర్ బాక్స్) అందజేశారు. ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, గ్రామస్తులు తన్నీరు శ్రీనివాస్, సత్యనారాయణ, వీరయ్య పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు

మధిర, నవంబర్18: ఆంధ్రా– తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఎన్నికల అధికారులు మధిర సమీపంలో చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. శనివారం మధిర పట్టణంలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. మధిర సీఐ వసంత్‌కుమార్ పాల్గొన్నారు.



ఆళ్లపల్లి: మాట్లాడుతున్న రేగా కాంతారావు



సారపాక: ప్రధాన సెంటర్‌లో ప్రచారం

# గుండెల నిండా.. గులాబీ జెండా..

"గులాబీ జెండా..

ఇది, తెలంగాణ కోసం పుట్టింది..
ఇది, తెలంగాణను సాధించి పెట్టింది..

అందుకే, ప్రజలంతా ఈ జెండాను
తమ గుండెలకు హత్తుకున్నారు..

అందుకే, ఈ 'జెండా'ను భారీ మెజార్టీతో
గెలిపించేందుకు సిద్ధమయ్యారు..

ప్రజలందరి గుండెల్లో.. నిలుస్తుంది గులాబీ జెండా..!
ప్రజలందరి ఆశీస్సులతో.. గెలుస్తుంది గులాబీ జెండా..!!"

– బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

ఆళ్ళపల్లి, నవంబర్ 18: తెలంగాణను సాధించి, అభివృద్ధి చేసి, అండగా నిలిచిన గులాబీ జెండాను ప్రజలంతా తమ గుండెలకు ప్రేమతో హత్తుకున్నారని పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. ఈ జెండాను సగర్వంగా.. భారీ మెజార్టీతో గెలిపించాలని, మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని ప్రజలను కోరారు. మండలంలో ఆయన శనివారం ఆళ్ళపల్లి, రాయిగూడెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. తెల్ల రేషన్ కార్డుదారులకు రూ.5లక్షల బీమా వస్తుందని, రైతులకు మరిన్ని మంచి రోజులు వస్తాయని, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందుతుందని చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో పినపాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సమగ్ర అభివృద్ధయ్యాయని చెప్పారు. ఊరూరికీ అభివృద్ధి నిధులు, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. అందుకే, కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు–నాయకులు కొండ్రు మంజు భార్గవి, రామయ్య, వెంకటేశ్వర్లు, శంకర్‌బాబు, నరసింహారావు, వెంకటనారాయణ, ప్రేమకళ, నిర్మల, కమల, నర్సింహారావు, పాయం నరసింహారావు, షేక్ బాబా, రాంబాబు, హఫీజ్, వెంకటేష్, సతీష్, ఆదాయం, ఆరిఫ్, కిషోర్‌బాబు, భద్రం, ప్రసాద్, రవికుమార్, ఖయ్యూం, ప్రవీణ్, నరేష్, సమ్మయ్య, సాంబయ్య, సుధాకర్, బాబు, సాయన్న, రవి, సత్యం పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారం

బూర్గంపహాడ్, నవంబర్ 18: మండలంలోని మోరంపల్లిబంజర్‌లో బీఆర్ఎస్ యూత్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఉప్పుసాక పంచాయతీలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత శనివారం సమావేశం నిర్వహించారు. ప్రచారం, ఓటింగ్‌పై చర్చించారు.

పినపాక, నవంబర్ 18: మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పొనుగోటి భద్రయ్య, బాడిశ మహేష్, బుల్లిబాబు, వర్మ, కామేశ్వరరావు, అశోక్ పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 18: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు–ప్రజాప్రతినిధులు శనివారం డప్పు వాయిద్యాలు, ప్రచార రథంతో ప్రచారం నిర్వహించారు. సారపాకలోని ప్రధాన సెంటర్, సుందరయ్య నగర్, మసీద్ రోడ్, కండక్టర్స్ కాలనీ, ముత్యాలమ్మ పేట, గాంధీనగర్, భాస్కర్ నగర్, బసప్ప క్యాంప్, బండలంలోని తాళ్లగొమ్మూరు, కోయగూడెం, ఇరవెండి, మోతేపట్టీనగర్ తదితర గ్రామాల్లో ఈ ప్రచారం సాగింది. శ్రీలత, బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కొయ్యల పుల్లారావు, పోతునూరి సూరమ్మ, కొర్సా లక్ష్మి, తుపాకుల రామలక్ష్మి, సానికొమ్ము శంకర్‌రెడ్డి, కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, బానోత్ శ్రీను, తిరుపతి ఏసోబు, గుల్ మహ్మద్, కోటమర్తి వెంకటేశ్వర్లు, పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, రామారావు పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 18: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ బూర్గంపహాడ్ మండల ముస్లిం మైనార్టీ నాయకులు శనివారం ఆళ్లపల్లి మండలంలోని మర్కోడు, తునికిబందల గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. గుల్‌మహ్మద్, ఖాదర్, సాబీర్ పాషా, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం, నవంబర్ 18: బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపును ఆంక్షిస్తూ శనివారం మండలంలోని రఘునాథపాలెం, చిరమల్ల గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రావుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 18: మండలంలోని సమితిసింగారం, ఆదర్శ నగర్‌లో నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బుద్ధరాజు నవీన్‌బాబు, నూకారపు రమేష్, ఎన్ఎన్.రాజు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, మద్దంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణిలో ప్రచారం

మణుగూరు టౌన్, నవంబర్ 18: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ భారతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్‌టీయూ) నాయకులు శనివారం సింగరేణి ఓసీ–2, ఓసీ–4 గనుల వద్ద ప్రచారం చేశారు. కత్తి రాము, మౌలానా, పాయం నర్సింహారావు, గంగపురి నారాయణ, బీఆర్ఎస్ ఓబీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక రామకోటి, మధుబాబు, కణతాల మహేష్, మాదేవి అశోక్, బాదావత్ రమేష్, జాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### రిటైర్డ్ కార్మికుల సంఘం తీర్మానం

మణుగూరు టౌన్, నవంబర్ 18: బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుకే ఓటేయాలని సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం తీర్మానించింది. మండలంలోని విఠల్‌రావునగర్‌లో జరిగిన ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కార్మిక సంఘాల అధ్యక్షుడు కత్తి రాము, నాయకులు పాయం నర్సింహారావు, ఎస్కే మౌలానా, గంగపురి నారాయణ, ఆర్.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



పినపాక: జానంపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



కరకగూడెం: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



మణుగూరు టౌన్: బీఆర్‌టీయూ నాయకుల ప్రచారం



సారపాక: ఆళ్లపల్లి మండలంలో ముస్లిం నాయకుల ప్రచారం



మణుగూరు టౌన్: సింగరేణి రిటైర్డ్ కార్మికులతో కత్తి రాము



మణుగూరు టౌన్: పెట్రోల్ బంక్‌లో ప్రచారం



సారపాక: తాళ్లగొమ్మూరులో ప్రచారం



బూర్గంపహాడ్: మోరంపల్లిబంజర్‌లో నాయకుల ప్రచారం



బూర్గంపహాడ్: ముఖ్య కార్యకర్తలతో మాట్లాడుతున్న శ్రీలత